


శ్రీ షిర్డీ సాయిబాబా



శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి


# శ్రమతో సేవ – సేవతో కైవల్యం మాసపత్రిక

వ్యవస్థాపకులు: శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్
ఎడిటర్: గొర్తి సాయి సుబ్రహ్మణ్యం

నేపథ్యం: మహాత్ముల సందర్శనం

సంపుటి: 02 సంచిక : 10
19-April-2019


శ్రీ సుబ్బరామయ్య సార్ జీవిత విధానం ద్వారా బోధించిన "శ్రమతో సేవ – సేవతో కైవల్యం" ను అనుసరించి మా జన్మలు ధన్యము గావించుటకు ఈ మాసపత్రికను ప్రారంభిస్తున్నాము. శ్రీ సుబ్బరామయ్య సార్ మనకందించిన అనుభవాలను, సాంగత్య స్మృతులను, సార్ ఆచరించి వాచా బోధించిన అమూల్య విషయాలను స్మరించుకొనుటకు, మహాత్ములు బోధించిన సత్సంగ, సద్గ్రంథ పఠనలకు ప్రేరణగా ఈ మా చిన్న సేవ.


**గమనిక** : ఎవరైనా ఈ e-magazine లో తమ వ్యాసాలను, అనుభవాలను పంచుకోదలిచినవారు saimaster.sevatrust@gmail.com కు e-mail చేయగలరు


**శ్రీ సుబ్బరామయ్య సార్ ప్రవచనం**

http://saimastersevatrust.org/Speeches/Aradana24th2007.wav
మహాత్ముల (శ్రీ స్వామి సన్నిధి) ప్రాశస్త్యం వివరిస్తూ శ్రీ సార్ speech

http://saimastersevatrust.org/Speeches/Utilizing%20Human%20Life.mp3
మహాత్ముల సన్నిధి దర్శనం లభ్యం అయ్యాక వారి కృపకు ఏమి చేయలో శ్రీ సార్ ఈ సత్సంగం లో వివరిస్తున్నారు.


**నీ పాద కమల సేవయు, నీ పాదార్చకుల తోడి నెయ్యము; నితాంతాపార భూత దయయున్, తాపస మందార నాకు దయ సేయ గదే !**

## మహాత్ముల సందర్శన ప్రాశస్త్యము

శ్రీ వెంకయ్య **స్వామి** వారు దైవము ఎలా ఉంటారు అని అడిగిన ఒక భక్తునితో **"నీయాల్నే వస్తే నీవే మీ కనుక్కుంటావయ్యా"** అంటారు. శ్రీమాస్టారు సాయి లీలామృతం లో వివరిస్తూ **దైవం, మహాత్ములు చూడటానికి సామాన్య మానవులు వలే ఉన్నా, వారి శక్తి సామర్థ్యాలు అపారము** అని అంటారు. శ్రీ సార్ బోధామృతం లో **దైవం ఎలా ఉంటారు? ఎలా జీవిస్తారు? ఏ లక్షణాలు కలిగి ఉంటారు ?** అన్న అవగాహన లేకుంటే శ్రీ మహావిష్ణువే ఎదురైనా నీవు పగటి వేషగాడు వలె ఉన్నావు అని రాస్తారు. అలానే తగినంత పుణ్యం సమకూరితే కానీ అట్టి మహాత్ములను గుర్తించలేమని మరి ఎంతో పుణ్యం, ఉత్తమ సంస్కారము, సాధన ఉంటే గాని వారిని తగు విధంగా సేవించి ఆశ్రయించ లేము అని ఈ ఇరువురు మహాత్ములు (శ్రీ సార్ మరియు మాస్టారు) చెబుతారు. అట్టి పుణ్య కర్మలలో భాగంగా పూర్ణసిద్ధి పొందిన మహాత్ముల చరిత్ర పారాయణ, సత్సంగం, బోధల మననం, ధర్మా చరణ, నిష్కామ కర్మ, దేవ ద్విజ గురు ప్రాజ్ఞ పూజనం, మొదలైనవి శ్రద్ధ, భక్తి విశ్వాసాల తోను, నిష్టతో నూ చేయమని చెప్పడమే కాక వారిరువురు అదే రీతిన చేసి తరించారు. **"నిజమైన గురు భక్తుల సాంగత్యం గురు కృపను మనకు చిగురింప చేయగలదని"** గురు చరిత్ర చెప్పినట్లు వారిరువురు గురు సేవ, మహాత్ముల సందర్శం, సేవ ఆచరించడంలో మనకు ఆచరణలో మార్గ దర్శకులయ్యారు. వాచా పుస్తక రూపంలో బోధించారు కూడా. మహాత్ముల సందర్శనం వల్ల మాత్రమే ఎంతటి మార్పు, ఉత్తమ ఫలితం ఉంటుందో, వారి దర్శనం చేసుకొనుటకు మన మానసిక, శారీరక సంసిద్ధత ఏ రీతిలో ఉండాలో, ఏ భావంతో మహాత్ముల సాంగత్యంలో గడపాలో, వారి దర్శనం ఆశీస్సుల విలువ అవగాహన కలిగితే మన జీవిత విధానం వారి ఇష్టానుసారం మలచుకోవడం వల్ల వారి దర్శన ఆశీస్సులు ఎంతగా మనకు లభ్యం అవుతాయో వారిరువురి సందేశాలు ఆచరణ ద్వారా ఇచ్చట గుర్తు చేసుకుందాము.



శ్రీ షిర్డీ సాయిబాబా



శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

## మహాత్ముల దర్శనానికి ఎలా వెళ్ళాలి ?:

ఒక భక్తురాలు **చివటం అమ్మ** తో మేము ఇచ్చటకు, రావటం పోవటం తప్ప మాకు ఏమీ తెలియడం లేదు అంటే శ్రీ చివటం అమ్మ **"వస్త మైనా వచ్చిందంటే"** అని అంటారు. శ్రీ సార్, మాస్టారు వివరిస్తూ మహాత్ముల సందర్శనానికి వెళ్లే విధానం, వారి దర్శనానికి బయలుదేరు ముందు నుండి, వారి సన్నిధిలో గడిపే విధానం, తర్వాత ఇంటికి వచ్చేంతవరకు వారి సన్నిధిలో అనుభవించిన తృప్తి శాంతి కొనసాగించుటకు తీసుకోవలసిన జాగ్రత్తలు "శ్రీ షిరిడీ క్షేత్ర సందర్శనము", "అవధూతలీల ముందుమాట" మొదలగు పుస్తకములలో వివరిస్తారు. శ్రీ సార్ కూడా ఇచట పొందుపరచిన ఉత్తరము లో రాసినట్లు వ్యర్ధ సంభాషణలు ప్రయాణంలో మాని బయలుదేరు మొదలు నుండి వారి నామస్మరణ, చరిత్ర పారాయణ చింతనలతో గడపమని, అన్య ఆలోచనలకు తావివ్వని రీతిన శ్రద్ధగా వారి చింతనలో మనసు నిలిపి మహాత్ములను దర్శిస్తే మాత్రమే తగిన ఫలితం పొందగలమని, వారి సన్నిధి ని అనుభవించడం, సాంగత్యం వల్ల మాత్రమే మనలో ఉత్తమ మార్పు సాధ్యం అని అంటారు. శ్రీ మాస్టారు మహాత్ముల దర్శనానికై వెళ్లే విధానం మనకు మార్గదర్శకం. శ్రీ మాస్టారు ఎంత దూరంలో నైనా ఎట్టి వాతావరణ పరిస్థితిలోనైనా మహాత్ములను దర్శించే అవకాశం కలిగినప్పుడు ఒక లుంగీ, చిన్న టవల్ సంచిలో పెట్టుకొని కష్ట ప్రయాణాలకు వెరవక ఎంతో ఆతృతతో వారిని దర్శించేవారు. అలానే ఎంతో ఓరిమితో వారి దర్శనం ఆశీస్సులకు పరితపించే వారని మనం "నేను దర్శించిన మహాత్ములు- 1, 2, 3, 4" భాగాలలో చూడవచ్చు. అంతటి తపన ఆర్ద్రత ఓరిమి, శ్రద్ధ, వైరాగ్యం, మహాత్ముల సందర్శనాభిలాష ఎలా వచ్చాయి ? శ్రీ సాయి సమాధి వద్ద భౌతిక మహాత్ముల దర్శనం ఆశీస్సులు ఇప్పించమని హృదయపూర్వకంగా ప్రార్ధన మాస్టారికి ఎలా వచ్చింది? ఆలోచించ దగ్గ విషయం కాదా?


అలానే శ్రీ సార్ "నాకు తెలిసిన మాస్టారు- మాస్టారు భోధామృతం" లో వ్రాసిన, చెప్పిన రీతి శ్రీ మాస్టారు చెప్పిన మహాత్ములను వారు దర్శించిన విధానం, మనం హృదయ గతం చేసుకుంటే కానీ మనలో మార్పు రావడానికి మార్గం సుగమం కాదనిపిస్తుంది. శ్రీ సార్ రంగన్న బాబు గారిని, చివటం అమ్మ ను, రామిరెడ్డి తాత గారిని, మాయి అమ్మను ఇలా మహాత్ముల నందరినీ దర్శించుటకు వెళ్ళేటప్పుడు దారిలో "ఎడతెగని నామస్మరణ నా ధ్యేయం" అని రాస్తారు. అలా నామస్మరణ చింతనల తో (శ్రీ మాస్టారు ఆశీస్సులతో) దర్శిస్తే వారి ప్రయాణంలోనూ, దర్శించినప్పుడు కలిగిన అనుభవాలు మరల మరల చదివితేగాని మనకు ఎందుకు అంత నామస్మరణ సాధ్యం కావడం లేదు ? ఎందుకు అంతటి ఆశీస్సులు లభ్యం కావడం లేదు అన్న తపన అయినా కలగదేమో ?

## మహాత్ముల దర్శనం -ఆశీసులు లభించుటకు చేయవలసినది ఏమిటి ?

శ్రీ మాస్టారి నాన్నగారైన శ్రీ అనంత చార్యుల వారు శ్రీ సాయి బాబాను దర్శించాలని ప్రత్యేక ప్రయత్నం చేయకున్నా, బాబా రూపం ఆరాధించుకున్నా, శ్రీ సాయి వారం రోజులు, రోజు దర్శనం ప్రసాదించి వారిలోకి వెళ్లిపోతుండటం **మహాత్ముల దర్శనం ఎవరికి సాధ్యం** అవుతుందో తెలుపుతుంది. శ్రీ సార్ ఈ సంఘటన వివరిస్తూ **ఎందుకు అలా దర్శనమైంది? అనుభవ మైనది? అని ప్రశ్న వేసి - వారి ఉత్తమ జీవన విధానం వల్లనే** అని చెబుతారు. అన్ని రూపాలలో ఉన్నది పరమాత్మ అన్న ఎరుకతో ఇతరులకు నిరంతర (వైద్య) సేవ చేస్తూ, అట్టి అవగాహన, దృష్టి అభ్యాసం చేస్తూ జీవిస్తుంటే (గట్టిపుణ్యం నిలుపుకుంటే) దైవ దర్శనం, మహాత్ముల దర్శనం, ఆశీస్సులు లభిస్తాయని



శ్రీ షిర్డీ సాయిబాబా



శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి


తెలుపుతారు. అలానే శ్రీ మాస్టారు, శ్రీ సార్ లు ఆచరించి జీవించిన జీవన విధానమే వారికి శ్రద్ధ భక్తులతో మహాత్ముల దర్శనం చేసుకోగల పరిణితిని ఇచ్చిందని, వారి పూర్ణ ఆశీస్సులను, అనుభూతులను ఇచ్చిందని గుర్తుంచుకోవాలి. మాస్టారు నిరంతరం సాయి సేవా చింతన తో గడపడం వల్ల వారికి నిరంతర స్మరణ సహజ సిద్ధం కాగా, శ్రీ సార్ సత్ సంగం, ధ్యానం, చక్కటి విధి నిర్వహణ అనవసరపు కాలక్షేపాల ను పూర్తిగా వదలటం, శ్రీ మాస్టారి సాంగత్యం, వాక్కులను అందుకొని వారికి మహాత్ముల ఉత్తమ దర్శన ఆశీస్సులను ఇచ్చిందని గుర్తించవచ్చు.

### మహాత్ముల సాంగత్యం లభ్యం అయ్యాక మనం చేయవలసినది ఏమిటి ?

ఇట్టి మహాత్ములు తారసిల్లినా వారి సాంగత్యంలో ఎలా గడపాలో, ఏ రీతిగా, ఏ భావంతో ఉంటే వారి కృప అనుభవించగల మో కూడా వారి ఆచరణ బోధనలలో గుర్తించవచ్చు. శ్రీ మాస్టారు "షిర్డీ క్షేత్ర సందర్శనం"లో వ్రాసిన రీతిన మహాత్ముల స్పర్శచే పునీతమైన మట్టి రేణువులు కూడా ఎంతటి పవిత్రమైన వో గుర్తిస్తే, వారి సన్నిధిలో శ్రద్ధ జాగృతమవుతుంది. శ్రీ సాయి లీలామృతం మరియు ఇతర మహాత్ముల చరిత్రలను పారాయణ చేస్తూ, వారు ఇచ్చిన అనుభవాల దృష్ట్యా వారి దివ్యత్వము, సామర్థ్యము ఎంతగా హృదయగతము అయితే, అంతగా మనం ఆ సన్నిధిని సద్వినియోగం చేసుకోగలుగు తాము అని అనిపిస్తుంది. అందుకే శ్రీ మాస్టారు ఏ మహాత్ముల సన్నిధికి వెళుతున్నా, ఆ మహాత్ముల చరిత్రను బాగా రెండు మూడు సార్లు అయినా పారాయణ చేసి వెళ్లమని చెబుతారు. శ్రీ సార్ కూడా మనం దర్శించిన, లేదా నమస్కరిస్తున్న మహాత్ములు ఎంతటి గొప్ప వారో మన, ఇతరుల అనుభవాలను గుర్తుంచుకొని హృదయ గతం చేసుకొని పెట్టిన నమస్కారానికి, లాంఛనంగా పెట్టే దండానికి చాలా వ్యత్యాసం ఉందని వారి సన్నిధిలో "ఒళ్ళు దగ్గర పెట్టుకుని" గడపమని చెబుతారు. దీనికి కూడా మన నిత్య జీవన విధానం, వారి చరిత్ర బోధలను అనుసరించి మలచుకునే మన ప్రయత్నమే ఉత్తమంగా దోహదం చేస్తాయని గుర్తించవచ్చు.

శ్రీ సార్ లెటర్స్ ల లోనూ ఎందరో భక్తుల అనుభవాలలోను చూచినట్లు వారి సన్నిధి మాత్రం చేతనే, ఎంతటి లౌకికమైన కష్టాలు, కోరికలు అయినా తీరడం, ఎంతో ఉత్తమ మానసిక మార్పు రావడం, ఉన్నత ఆధ్యాత్మిక అనుభవాలు కలగటం చూడవచ్చు. శ్రీ సార్ అవధూత లీలలో వారి - వారి శ్రద్ధ, తపన అనుసరించి ఈ అనుభవాలు కలగటం **వివరిస్తూ "కొందరికి స్వామీ, అనుకోగానే నొప్పి పోతే, కొందరికి దర్శించిన తర్వాత, మరి కొందరికి దర్శించి సేవించిన తరువాత తగ్గటం". "ఇలాంటివి వ్యత్యాసం ఏమి స్వామి ?"** అంటే, **"వాళ్ళుండే దాన్ని బట్టి కదయ్యా మనం ఉండేది"** అన్నట్లు వారి విశ్వాసాన్ని, శ్రద్ధను అనుసరించి అని చెబుతారు. అట్లే **విశ్వాసాన్ని కలిగించేది ఏమిటి? అన్న ప్రశ్న వేసి, వారి దివ్య స్థితిని, వారు మనకు ఇతర భక్తులకు ప్రసాదించిన అనుభవాలను, మన హృదయ గతం చేసుకుని నిలుపుకోవడం, వారి బోధల ఆచరణ అని శ్రీ సార్ చెబుతారు.** ఎందరో భక్తులకు మహాత్ముల దర్శనం, సాంగత్యంతో రోగ నివారణ, పతిత మైన ఆలోచనల నుండి మార్పుట, ఉత్తమ ధర్మాచరణ, జీవన విధానం పై శ్రద్ధ మొదలగునవి కల్గటం మనం అవధూత లీల, సాయి లీలామృతం, అలానే ఇతర మహాత్ముల చరిత్రలు, శ్రీ రామకృష్ణ పరమహంస వంటి మహాత్ముల, శిష్యుల జీవన విధానాలలో చూస్తాము. ఇచ్చట శ్రీ మాస్టారు "వెన్నెల పువ్వులు" లో రాసిన రీతి మహాత్ములను దర్శించి సేవిస్తే వారి లౌకిక సర్వ భాద్యతలు సునాయాసంగా వారు వహిస్తారని, లౌకిక ఆధ్యాత్మిక ఉన్నతికి చింత అవసరం లేదని తెలుస్తుంది. వారిచ్చిన సావకసాన్ని (సదవకాశాన్ని ), విరామ సమయాన్ని, అనుభవాలను సద్వినియోగం చేసుకోకుంటే, అచ్చటి శ్రీ మాస్టారి హెచ్చరిక కూడా వర్తిస్తుందని మనం గుర్తుంచుకోవాలి.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి


### శ్రీ వెంకయ్య స్వామి సన్నిధిలో ముక్తి నొందిన ధన్యజివి అనుభవం :

శ్రీ స్వామి సన్నిధిలో జీవిత చరమ ఘట్టం సద్వినియోగం చేసుకొని ముక్తి పొందిన "మిలట్రీ స్వామి" సంఘటన గుర్తు తెచ్చుకుందాము. ఈ "మిలట్రీ స్వామి" మిలటరీలో కర్నల్ గా చాలా సంవత్సరాలు పనిచేసి రిటైర్ అయ్యి, దివ్యమైన సందేశంతో, అనుబంధంతో వెంకయ్య స్వామి వారి సన్నిధికి సుమారు 1999-2000 సంవత్సరంలో రావటం జరిగింది. వీరికి గల ఆధ్యాత్మిక చింతల వల్ల వారు రిటైర్ అయ్యాక సన్యాసం తీసుకుని, వారి కుమారులకు కచ్చితంగా తన వద్దకు రావద్దని చెప్పారు. శ్రీ స్వామి సన్నిధి గూర్చి ఎవరో చెబితే వచ్చి స్వామి సన్నిధికి ఆకర్షితులై, ముక్తికై స్వామిని ఆశ్రయించి గొలగమూడి లో ఉండదలచారు. కానీ వారు నివసించ సరైన ఇల్లు దొరకలేదు. ఒక పూరి పాక ఎలాగో అద్దెకు దొరికింది. వారు చాలా పొడుగు. ఆ ఇంటి ద్వారం వారికి తరచూ తలకు తగిలేదీ. వారు ఒకరిచే వండించుకుని తినేవారు. వంట వారి వల్ల, చుట్టు ప్రక్కల వారి వల్ల, ఇంటి అసౌకర్యం, ఇలా ఎన్నో బాధలు అనుభవిస్తూ, స్వామి సన్నిధి వీడలేదు. మరి రెండు, మూడు ఇండ్లు మారినా వారికి ఏదో ఇబ్బంది ఉంటుండేది. శ్రీ సార్ వారితో స్వామి ఆ బాధల ద్వారా కర్మ క్షాళన చేస్తున్నారని, స్వామి సన్నిధిలో ఉండ గలగడం లోనే వారి అనుగ్రహం మనకు ఎంతో కలుగుతుందని, వారి కోరిక ఫలిస్తుందని చెప్పేవారు. వారికి తరువాత సాయి మాస్టర్ నిలయంలో సార్ వసతి కలిగించారు. వారికి ఒకసారి విపరీతమైన పన్ను నొప్పి వచ్చింది. ఎంతకూ తగ్గకుంటే శ్రీ దర్గా స్వామి వారి వద్దకు వెళ్లారు. చెప్పుకుంటే రేపు చెబుతాను, ఈ రాత్రి అచ్చట నిద్ర చేయమన్నారు. మరు రోజు ఉదయం మాట్లాడుతూ "నీకు ఏమి చేయబోయినా, వెంకయ్య స్వామి చెయ్య అడ్డం పెడుతున్నారు" అన్నారు. సార్ తర్వాత ఇలా వివరించారు: మీరు కోరినది ఏమిటి? ముక్తి, స్వామిని ఆశ్రయించాక తగిన కర్మ క్షాళన చేసి కోరిక నెరవేర్చే బాధ్యత స్వామి తీసుకున్నారని. అదే రీతి వారి చివరి సమయంలో పూర్తి ఎరుకతో ధ్యానం చేస్తూ చేస్తూ బ్రహ్మ రంధ్రం గుండా వారి శరీరం చాలించారు. మోక్షం, ముక్తిని అవలీలగా ప్రసాదించగల స్వామి సన్నిధి ప్రసాదించ లేనిది ఏముంటుంది? శ్రీ సాయి సన్నిధి, స్వామి సన్నిధిలలో ఇటువంటి ఎందరో భక్తుల అనుభవాలను సంఘటనలను చూడవచ్చు.

### గురు సందర్శన – ప్రాశస్త్యం :

అందుకే **శ్రీ సార్ ముఖ్యంగా ప్రోత్సహించిన వానిలో తరచు గొలగమూడి-మహాత్ముల, గురు దర్శనం చేసుకోవడం అత్యంత ప్రధానమైనది.** తరచు, వారం వారం, నెలకొకసారి, లేదా కొద్ది నెలలకు ఒకసారైనా, మహాత్ముల గురు సన్నిధుల దర్శనం చేసుకోవాలని చెప్పటమే కాక, శ్రీ సార్ ఎందరి చేతో చేయించిన అతి ముఖ్య సాధన ఇది. శ్రీ రామకృష్ణ బట్టు, Chennai, ఒకసారి సార్ తో **"నాకు భక్తి లేదు, సార్. గొలగమూడి వస్తుంటాను అంతే." అంటే శ్రీ సార్ "నీకు భక్తి ఉన్నా, లేకున్నా స్వామి దర్శనానికి నెల నెలా వస్తుండు. వారు నడిపిస్తారు."** అన్నారు. అలానే **స్వామి అనుగ్రహం ఎలా కలుగుతుంది?** అని అడిగిన దమ్మపేట లక్ష్మి గారితో **"మీరు నెల నెల వస్తుండమ్మా స్వామి అనుగ్రహం కలుగుతుంది."** అనడమే కాక అలా దర్శనానికి రావటంలో ఇబ్బందులను ఎలా అధిగమించాలో చెప్పి సహకరించి చేయించారు. అలానే సాయితో " నీవు వస్తూ ఉండు" అని, అలానే ఎందరికో చెప్పి చేయించారు. నిజానికి ఏ రకమైన ఇబ్బంది అయినా శ్రీ స్వామి దర్శనమే ప్రధానంగా చేయించారు. నగేష్, ప్రసాద్ లు వారం వారం


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

రావడం ఎన్నో సంవత్సరాలు, ఒక దివ్యమైన సాధనగా చేయించడమే కాక వారికి తన సాన్నిధ్యాన్ని ప్రసాదించి ఎన్నో అద్భుత అనుభవాలు ఇచ్చారు. ప్రసాద్ వారి చెల్లి పెండ్లి విషయంలో "స్వామిని ఏ ముఖం పెట్టుకొని అడుగుతాము? రెండు వారాలకు ఒకసారి రమ్మని", అలానే హైదరాబాద్ వెంకటేశ్వరరావు వారి అన్నయ్య పెండ్లి విషయంలో కూడా "కొన్ని వారాలు దర్శించ మనటం" ఇలానే మరెందరి కో ఎన్నింటి కో స్వామి సన్నిధి దర్శనాలనే ఔషధాలుగా సూచించారు. శ్రీ సార్ ఒక సందర్భంలో "శ్రీ స్వామి సమాధిని తాకేందుకు ఎవరికైనా అర్హత ఉందా? అది నిప్పు" అన్నట్లు మన అంధత్వం కొద్దీ మనకు ఆ మహాత్ముల సన్నిధి విలువ స్పష్టంగా అనుక్షణం తెలియకున్నా, గుర్తుంచ లేకున్నా శ్రీ సార్, మాస్టర్ల ఆచరణ, వారి బోధ, ప్రసాదించిన అనుభవాలు మననం చేసుకుంటూ, వారి సన్నిధి గుర్తు నిరంతరం హృదయ గతం చేసుకొని జీవిస్తూ, తరచు వారి సన్నిధిని దర్శిస్తూ ఉంటే వారి కృప వల్ల తప్పక ఆ సన్నిధి లో శాంతి నిరంతరం అనుభవమై దానిని నిలుపుకోగలము. మనకు వారి దివ్య సన్నిధి ప్రభావం పూర్ణంగా ఎరుక పరచి, వారి సన్నిధి నిరంతరం అనుభవగతం మై, సహజ సిద్ధ మవుటకు తగ్గ అవసరమైన ఆచరణ ప్రేరేపించి చేయించమని ప్రార్థిస్తూ

\- సాయి

### మహాత్ములు ఎలా ఉంటారు ? మనం ఎలా గుర్తించాలి తెలిపే శ్రీ సార్ letter :

గొలగమూడి
20-10-1999

పూజ్యపాదులు లక్ష్మక్క గారికి పెసల సుబ్బరామయ్య నమస్కారములు. నా మనసులో ఉన్నది వ్రాస్తున్నాను. తప్పులు మన్నించమనవి.

శ్రీ సాయి, శ్రీ మాష్టారుగారు వేరు కాదు. అసలు వారు ఎక్కడ ఉన్నారు? అందుగలడిందులేడని సందేహము వలదు అన్నట్లు ఉన్నారు. అన్నీ జీవుల హృదయాల్లో ఉన్నారు. మనకు తెలియకుండానే కొన్ని ఆలోచనలు జరిగిపోతాయి. కానీ ఆ ఆలోచనలు వారికి తెలియక పోవడం అసంభవం. వారు మన అంతరంగం నుండి నిరంతరం బోధిస్తున్నారు. ఆ బోధ విని ఆచరించడం నేర్పమని మనం వారిని హృదయపూర్వకంగా ప్రార్థించాలి. అంతేగాని ఇతరులనుండి సందేశాలు ఆశించడం నాకు ఇష్టంలేదు. ఎందుకంటే లోకం దృష్టిలో గొప్పవారు కావచ్చుకానీ మాష్టారి వరుపురాయికి నేటి గురువులు ఒక్కరు కూడా నిలువలేరు. ఇలాంటి గురువుల మాటలు సందేశాలుగా భావించడం తగునా అని నా ఆలోచన.

ప్రతి విషయానికి (1) శాస్త్రవాక్యం (2) గురోర్వాక్యం (3) ఆత్మ నిశ్చయం. ఈ మూడు ఏకీభవించాలని పెద్దలు చెప్పారు. ఎప్పుడైన మొదటి రెండూ ఒకదానితో ఒకటి ఏకీభవించకుంటే ఆత్మనిశ్చయాన్నే ఖాయపర్చుకోమన్నారు.

సద్గురువులు మాటే పరిగణలోకి తీసుకోవాలి కానీ ఇతరుల మాట కాదు.


1. ఎవరి సన్నిధిలో మనసు శాంతించి కాలగతి తెలియదో అది సద్గురు సన్నిధి.
2. మనం చెప్పకుండానే వారి సన్నిధిలో జరిగేందుకు వీలులేని వాటిని కోరినట్లయితే (మనసులో) ఆ కోరిక మనం చెప్పుకున్న కాలంలో తీర్చిన వారు సద్గురువులు.
3. సద్గురువులెవ్వరూ రోగాలకు కారణాలు చెప్పరు, రోగాలు తగ్గిస్తారు.
4. సద్గురువుల దృష్టిలో ధనమునకు ధాన్యపు గింజ కున్నంత విలువ కూడా ఉండదు.
5. గురువును ప్రశంశించని వాడు నిషిద్ధ గురువు
6. నియమాలు అక్కరలేదనే వారు సినిమాలు చూడవచ్చని చెప్పేవారు శ్రీ ఆచార్య భరద్వాజ గారి కంటే ఎంతో గొప్పగా తెలిసినవారని తలచాలి.
7. సర్వవ్యాపకత్వము, సర్వజ్ఞత్వము, సర్వసమర్థత్వం, ఆత్మ రక్షణ లేని వారు కూడా సద్గురువులుగా చెప్పబడి అవడం కలియుగ ధర్మం.

పై పరిధిలో మనం పయనించేటట్లు చేయమని శ్రీ మాష్టారిని ప్రార్థిద్దాం. హత్‌దరూన్ చలాల్ చేసేటట్లు దయచూడమని కన్నీటితో ప్రార్థిద్దాం.

నమస్కారములతో
పెసల సుబ్బరామయ్య



శ్రీ షిర్డీ సాయిబాబా



శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

**మహాత్ములను దైవాన్ని దర్శించుటకు వెళ్ళేటప్పుడు ఉండవలసిన శ్రద్ధ ను శ్రీ సార్ ఈ letter లో తెలుపుతున్నారు.**

గొలగమూడి
17-05-2000

Dear Raja ! శుభం, క్షేమంగా దత్తక్షేత్రాలు దర్శించి రావలసింది. యాత్ర కొనావరకూ ముఖ్యంగా గుర్తుంచుకోవలసిన విషయం పక్కవారితో మాట్లాడకుండా ఉండాలని. ఇలాంటి సమయాలలో ఎక్కడలేని మాటలూ వస్తాయి. అవి వదలనిదే మన మనస్సు సాయి మీద లగ్నంకాదు. ఎన్నో కోటానుకోట్ల జీవులకు రాని అవకాశం సాయి మనమీద దయవలన మన కనుగ్రహించారు. వచ్చిన సదవకాశం జాగ్రత్తగా సద్వినియోగం చేసుకోవలసింది. పారాయణ నామస్మరణ మొత్తం మీద విడవకుండా జరిగేటట్లు అందరూ చూచుకోవలెను. మనకెవ్వరైనా ఆయా స్థలంలగూర్చి వివరిస్తుంటే శ్రద్ధగా వినడం. అంతటి మహనీయులు ఉనికిచే పవిత్రమైన ఆ స్థలాలలోకి మనం అడుగిడగల్గడం కేవలం వారి దయ మాత్రం మన కొద్దిపాటి పుణ్యం నిజానికి చాలదు. కానీ వారు పరమదయామయులు గనుక మనకా అవకాశం ఇస్తున్నారు.

ఇతరులు చేసే తప్పులు మనం పట్టించుకోకూడదు. మనం క్షుణ్ణంగా సాయి ఆజ్ఞలు పాటించేందుకు తీక్షరణ శుద్ధితో ప్రయత్నించడమొక్కటే మన కర్తవ్యము. అవతలి వారు తప్పుచేస్తుంటే చూస్తుంటే అధర్మమనుకోకు. ఆ తప్పును సరిదిద్దే సున్నితమైన పద్ధతి యోచించు. సాయిని ప్రార్థించు. ఎట్టి పరిస్థితిలోకూడా మన మనస్సు పాడుచేసుకోకుండా శాంతి అనుభవించాలి.

యాత్ర నుండి రాగానే లెటరు వ్రాయి. నీటవలు పంపాను చేరింది గదా.

శ్రీ స్వామివారి ఆశీస్సులు సదా నీకుండాలని ప్రార్థిస్తూ
మీ
పె.సుబ్బరామయ్య.

**మహాత్ములను సన్నిధి ప్రాశస్త్యం గుర్తు చేస్తూ శ్రీ సార్ లెటర్:**

**om**

**గొలగమూడి**

**24-02-05**

పూజ్య గురు బంధువులైన శ్రీ రామశాస్త్రి గారి కి లక్ష్మి అక్క గారి కి నమస్కారములు.

హలో సాయి! ఎలా ఉన్నావు. నా కేమి తోచడం లేదు, తిని నిద్ర పోవడమే పని అని వ్రాశావు. ఈ టైం లో అదే మంచిదేమో? శ్రీ స్వామి వారు ఆ పని చేయిస్తున్నారు. ఇంతకు ముందు అమ్మ "దివ్య సన్నిధి" అనే హెడ్డింగ్ క్రింద ఈ కింది లీలలు వ్రాశారు. గుర్తు తెచ్చుకొని మరి కొన్ని వ్రాయండి. ఇంటి దగ్గర గొలగమూడి వస్తాను అని చెప్పగానే ఆరోగ్యం ప్రసాదించిన తన దాసుల బ్రోచిన సన్నివేశములు కూడా వ్రాయండి. దీని ద్వారా మన మనస్సును ఆ సద్గురు మూర్తి పరం చేయగలుగుతావు. ఇంతకు ముందు వ్రాసినవి 1.గుద్దేటి ఆంజనేయులు 2. ఒంగోలు - ఇస్లాం పేట పద్మ 3. కోట గుద్దలంకయ్య అన్నం తినటం 4. హైదరాబాద్ కృష్ణ మూర్తి ప్రదక్షిణలు చేయటం నడుము నొప్పి పోవడం ప్రస్తుతం కాళ్లు యూడ్చుకుంటూ నడవటం 5. చెముడు గుంట ఆదెయ్యను ఒక్క రాత్రిలో కర్ర లేకుండా నడువ చూడాలని స్వప్నా దేశంతో నడవటం 6. హైదరాబాద్ చింతా లక్ష్మి నారాయణ గారి ని ఉద్యోగంలో చేర్చుకోవడం క్రమంగా కేసు కొట్టి వేయడం మరల అరెస్ట్ చేయడం పోలీస్ రాత్రికి ఇంటికి వచ్చి వారిని విడిపించడం

7 అమలాపురం - తల్లికి ప్రాణ భిక్ష

8. శ్రీ రామయ్య పక్షవాతం పోవడం

9.ఉచ్చురి పాలెం పోస్టు మాస్టర్ శివ రామయ్య ను ఉప్పు లేకుండా ఒక పూట తిన మనడం- వ్యాధి పోవడం

10 హైదరాబాద్ గణపతి ఉత్సవాలలో చేయి నరికి 6 నెలలు లేక ఒక సంవత్సరానికి వేళ్ళు కదిలిస్తా డంటే గొలగమూడి వచ్చిన 4 వ నాటి నుండి క్రికెట్ ఆడటం

11 పెసల సుబ్బరామయ్య ఆయాసం తగ్గించి గొలగమూడి లో ఉంచడం

12 ఇంతకు ముందు చావాలనుకున్న నన్ను 15 రోజులు తినరానివి తిని మందు తినమన్నా నా ప్రార్ధన లేకుండా ఆయాసం తగ్గించడం

13 శ్రీహరి కోట మాధవ రావు గారి భార్యను మీ సన్నిధి కి వొస్తానని అనగానే సాయంకాలమునకు బ్లీడింగ్ మాయ మవడం.

14 కుడుముల జయ్యమ్మ కుమారుని కి కండ్ల గ్రుడ్లలో జనగారి పొతే తిరిగి రావడం.

15  ఎరుకుల పాలెం సిద్దమకు సంతాన మివ్వడం

16 విద్యానగర్ రవికుమార్ గారి స్వస్థత

17 భాషా పిచ్చి కుదర్చడం

18 బద్వేలు తెనాలి కోదండ రామయ్య open heart సర్జరీ లేకుండా నయం చేయడం.

19 ఈదురు ఉప్పల వెంకయ్య భార్య శేషమ్మ కు కాళ్ళు చేతులు నొప్పి తగ్గటం

20 బత్తిన రమాదేవి మద్రాస్, చెయ్యి నొప్పి తగ్గటం

21 పాటోలు పిచ్చయ్య కాన్సర్ పోవడం

22 నట్టేట్టి లక్ష్మమ్మ మనబోలు వారి భూత బాధ

23 చెరుకూరి రాజమ్మ కడుపులో గడ్డ

24 భగవంతుల రఘు భార్యకు B.P.కి సేప్రసాల్ అనే మందు స్వప్నంలో చూపించడం

25 శ్రీ పి. రవి కుమార్ గారు విద్యా నగర్ - mind stuck up కావడం (ధుని వద్ద ఉపసమనం)

26 కల్పాకం తమిళనాడు ప్రణీత్ కు PLATELETS లక్షల నుండి వేలకు పడిపోతే రక్షించడం

27 G.V.S. సాయి సుబ్రహ్మణ్యం దమ్మపేట వారి అనుభవాలు

పై అనుభవాలన్నీ వ్రాసి ఉన్నాయి. ఇవి లేక ఇంకా కొన్ని వారి దివ్య సన్నిధి మహిమ తెలిపే అనుభవాలు వెతికి వ్రాయండి. మీకు సత్ కాలక్షేపము నాకు బుక్ ప్రింటింగ్ కు ఉపయోగముగా ఉంటుంది.

మీ దగ్గర అవధూత లీల ఉందను కుంటాను. మిగతా చిన్న పుస్తకాలన్నీ పంపుతున్నాను. దయచేసి చదివి కాలాన్ని సద్వినియోగం చేసుకో. శ్రీ స్వామి వారు హైదరాబాదుకు పంపితే మనం మాట వినకుండా ఇష్టా ఇష్టాలకు లోనై - ఆశ చావక గొలగమూడి లో సత్సంగం వింటే ఏదో వస్తుందని భ్రమిస్తూ శ్రీ స్వామి వారి మాట వినకుండా ఇష్టా ఇష్టాలకు లోనై- ఆశ చావక గోలగమూడి లో సత్సంగం వింటే ఏమో వస్తుందని భ్రమిస్తూ శ్రీ స్వామి

వారి మాట వినని పాపం మూట కట్టుకోవద్దు. నీ ఆరోగ్యం బాగైనంత వరకు డాక్టర్ గారి మాట విని తీరాలి. అలా వినకుంటే ఏమి జరుగుతుందో అయతనియతో పాక్యానం తెలుపుతుంది. శ్రీ స్వామి వారి సన్నిధి గొప్పది కదా, అంటే అది కొంత LEVEL వారికే. మరి కొందరికి దూరంగా ఉండి సాధన చేసుకోవడం మంచిది. ఏది ఎవరికి ఇవ్వాలో శ్రీ స్వామి కి బాగా తెలుసు. నీవు ఇష్టా ఇష్టాలు వదలి డాక్టర్ గారి సలహాలు పాటిస్తూ ఉండు. ఏ పుస్తకం చిక్కితే దాన్ని ఇంగ్లీష్ లో కి మార్చే ప్రయత్నం చేస్తూ ఉండు. ఏదినిజం, మతంఎందుకు , శ్రీ చీరాల స్వామి గారు, శ్రీ చివటం అమ్మ ఇలాంటి పుస్తకాలు ఇంగ్లీష్ లోకి మార్చే ప్రయత్నం చెయ్యి. మనసు నిలిపేందుకు ఇది ఉత్తమ సాధన అని నా కొద్ది పాటి బుర్రకి తోస్తుంది. ఏది ఏమైనా డాక్టర్ గారి సలహా ప్రకారం నడుచుకో. అమ్మను, నాన్నను కష్ట పెట్టరాదు. మాతృ ఋణం, పితృఋణం తీర్చడం కష్టమన్నారు పెద్దలు. వాళ్ళ ఎడల ఎంతో పూజ్యభావం ఉండాలి. నేను ఇద్దరు బిడ్డల తండ్రి అయినాక కూడా మా అమ్మగారు తిడుతుంటే నవ్వుకుంటూ వెళ్ళేవాడిని. నా కుమార్తె నీ కింకా అమ్మను చూస్తే భయమేమిటి? అని ఎగతాళి చేసేది, సీరియస్ గానే. అయినా మనం చలించకూడదు. ఒక్క రోజు తల్లి మన పీతి గుడ్డలు తన చేతులతో పిండిన దానికి సాటి వస్తుందా వారికి మనం పెట్టె పెట్టు, చేసే సేవ. బాగా లోతుగా ఆలోచించు. నీకు నేను చెప్పనక్కరలేదు.

నీ శ్రేయోభిలాషి,

పెసల సుబ్బరామయ్య.

నీ కేమైనా పుస్తకాలు కావలి అంటే వ్రాయి పంపుతాను. ఈ పంపే పుస్తకాలలో మీకు పనికి రాని వానిని మీకు తెలిసిన చదివేవారికి ఇవ్వండి.

**మహాత్ముల సేవ కృప లభించే మార్గం శ్రీ సార్ మాటల్లో :**

om

గొలగమూడి

11-10-05

Dear Ravi,

నీ పేరు G.V.R.M.S.Subrahmanyam అయితే రవి అని ఎందుకు పిలుస్తున్నారు? కవరు పై అడ్రసు చూచి ఎవరు క్రొత్త వారనుకున్నాను. శ్రీ స్వామి వారి చరిత్రలో what do you mean by negligence of duty? అని శ్రీ స్వామివారు ఒకరిని మందలిస్తారు. అది మనందరికీ మందలింపే. మన duty చదువు. దానిని పాడు చేసేవే ఈ చాపల్యాలు. విద్యార్థి లక్షణాలు మరలా గుర్తు తెచ్చుకో.

**మితాహారం; జీర్ణవస్త్రం; కాకదృష్టి; బకధ్యానం**

మితాహారమంటే భగవద్గీతలో యుక్తాహార విహారస్య అన్నారు. బిసికెట్లు, టీలు ఎలాగంటే అలా తిని, త్రాగితే ఇంద్రియములలో చరించిన వాళ్ళ మయి మన బుద్ధి హరించబడుతుంది. **బుద్ధి హరించాక మనం మన duty (చదువు)**

**neglect చేస్తాము. చదివినట్లే ఉంటాము. చదువుతాము. కానీ నిష్ప్రయోజనమై పోయి నూటికి నూరు మార్కుల నుండి 40 మార్కులకు దిగజారుతాము.** ఎవరికి వారే బుద్ధి తెచ్చుకుని ఇంద్రియ నిగ్రహము, చాపల్యములు చంపుకోవడము చేయాలి గాని శ్రీ స్వామివారు ఏమి చేస్తారు. ఏమీ చేయరు. నరసమ్మ, వక్కెమ్మ, రోసిరెడ్డికి చేశారే అంటే వారి త్యాగము, పట్టుదల వైరాగ్యము మన కున్నాయా? వారిది ఎన్నో జన్మల సాధనో గదా. మనం కూడా ఈ జన్మలో వైరాగ్యము, చపల్యములు నిగ్రహించుట మొ|| సుగుణములు అలవరచుకోకుంటే ఏ భగవంతుడు మనలను రక్షించరు. వక్కెమ్మ, నరసమ్మల వంటి త్యాగముందా మనకు? ఇతరుల గొప్పకు సంతోషించాలి. మనకు అది లేదే అని బాధపడకూడదు. అసూయాది దుర్గుణాల నుండి విడిబడే తీవ్ర ప్రయత్నం చేయాలి. అలాంటి భావాలకు ప్రాయశ్చిత్తం చేసుకోవాలి. Each is great in its own place అన్నారు. భగవంతుడు మనలను ఏ విధంగా ఉంచితే అలా సంతోషంగా మన డ్యూటీ అంతా వారి సేవనని ఆత్మ పూర్వకంగా విశ్వసిస్తే అలా చేస్తే అన్నీ వారే చూచుకుంటారు. ప్రెసిడెంట్ of ఇండియా – పాకీ పనివాడు ఇద్దరూ ఒక్కటే.

********* సద్గురు దేవా శరణం శరణం *********

### మహాత్ముల, వారి దర్శన, సన్నిధి ప్రాశస్త్యం వివరించే లెటర్స్:

ఓం

గొలగమూడి
30-08-2003

Dear Nayak garu !

మహనీయుల సమాధుల దర్శనం అనేది చాలా ఉత్తమ సంకల్పము. ప్రతివారి చేత ముందు చక్కగా పారాయణ చేయించు. ముందుగా ఆయా స్థలాల ప్రాశస్త్యము వారికి బాగా తెలియచెప్పు.ఆయామహనీయుల గూర్చి బాగా వారికి హృదయానికెక్కేటట్లు బోధించు. శ్రీ మాష్టారికి నమస్కరించుకుంటే వారే మనద్వారా పలుకుతారు. ఇది అక్షర సత్యము.

నమస్కారములు
పెసల సుబ్బరామయ్య

గొలగమూడి
13-11-2002

Dear Siva!

నీ లెటకు చేరింది. శ్రీ నాంపల్లి బాబాగారు స్వప్నదర్శన మిచ్చి మాట్లాడారంటే భౌతిక దర్శనంతో సమానమే. తొణుకు బెణుకూ లేకుండా భగవంతుడు నీకిచ్చిన పని చక్కగా చేస్తూపోవడమే మార్గము. తొందరపడి భగవంతుడు మనకిచ్చిన పని చేయడంలో అశ్రద్ధ చూపకూడదు. ఇంత గొప్ప సృష్టిలో మన పాత్ర మనం చక్కగా నిర్వహించేటట్లు మొదట చూచుకోవాలి. ఆధ్యాత్మికత పేరుతో నేడు లోకంలో జరిగే విస్సృంఖలత గుర్తుంచుకో. శ్రీ స్వామి వారు నిన్ను సర్వదా కాపాడాలని ప్రార్థిస్తూ,

మీ
పె. సుబ్బరామయ్య.

శ్రీ సత్యసాయి గారిని గురించి నీ భావన correct గానే ఉంది. శ్రీ మాష్టారు కూడా అలానే చెప్పేవారు. "నేను సాయిని అనే మాట ఒక్కటి తప్పితే మిగిలిన అన్నింటిలోనూ వారు మనకు మార్గ దర్శకులు" అనేవారు.

శ్రీ స్వామి వారి ఆశీస్సులతో
మీ
పె. సుబ్బరామయ్య.

ఇక్కడ మిలటరీ స్వామి స్వర్గస్తులయ్యారు. సాయినాధుని భక్తులలో మహల్సాపతి, శ్రీ వెంకయ్య స్వామి వారి భక్తులలో పోలిరెడ్డి గారు దేహత్యాగం చేసినట్లు చేశారు. మార్చి 24వ తేది మద్రాసులో తన సొంత Room లో పదిమంది మిత్రుల ఎదుట వారు ధ్యానం చేస్తూ శరీరం వదిలారు. శ్రీ స్వామి వారి కోసం వారు గొలగమూడిలో ఉండేవారు. Latrine, బాత్ రూము లేదు. ఇంటి గోడలు 4 అడుగులు ఎత్తు. ఈ కష్టాలన్నీ సంతోషంగా భరించాడు గనుకనే వారికి ఉత్తమంగా శరీరం త్యజించే భాగ్యం కల్గింది.

పె. సుబ్బరామయ్య.

## మహాత్ముల సన్నిధి సద్వినియోగం చేసుకొనుటకు శ్రీ సార్ సూచనలు:

గొలగమూడి

25-03-1999

పూజ్యులైన శ్రీమతి G. లక్ష్మక్క గారికి పె.సుబ్బరామయ్య నమస్కారములు.


మీరు వ్రాసిన letter చేరినది. ఎన్నాళ్ళు గా ఉంటున్నారు? ఈ విధంగా నైనా తమరు శ్రీ నాంపల్లిబాబా గారిని దర్శిస్తున్నారు. చాలా సంతోషం. వేసవి సెలవుల్లోనైనా శ్రీ స్వామి వారి దర్శనానికి ఒకసారి గొలగమూడికి రండి. శ్రీ సాయి మాస్టారు నిలయం చూడవచ్చు. శ్రీ మాస్టర్, శ్రీ సాయి, శ్రీ స్వామి వారి పటాలు పెట్టి అఖండ దీపం ఉంచాము. నిత్యం సాయంత్రం 6.30 నుండి 8.00 వరకు సత్సంగం. చాలా కొద్ది మందితో, ఎవ్వరు రాకుంటే ఇద్దరితో. ఎవ్వరిని పిలవటం లేదు. మిలారేపా చరిత్ర చదువుతున్నాము. అది కాగానే శ్రీ సాయి ప్రభోధామృతం తర్వాత అవధూత భోదామృతం. శ్రీ మాష్టారికి నా మీద ఎంత దయో చూడండి. వారి నిలయాన్ని నిర్మించుకొని నా కోరిక ప్రకారం నా దగ్గరుండి గైడ్ చేస్తున్నారు. కాని నేనే మొద్దుబారి కాలం వృధా చేస్తున్నాను. ఈ మధ్య మూడు రోజులు మూడు సందేశాలిచ్చారు.

**తొలి రోజు – ఇచ్చిన సదవకాశం సద్వినియోగం చేసుకోకుంటే బూడిదై రాలిపోతావు.**

**రెండవ రోజు- మాయ ఎవ్వరిని తనంతట తానుగా అతిక్రమించ నివ్వదు. నీ ప్రత్యేక ప్రయత్నము ద్వారా మాయను అతిక్రమించాలి.**



శ్రీ షిర్డీ సాయిబాబా



శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

**3వ సారి - సద్గురువును అక్కిం వెంకటరామిరెడ్డి లాగా వెంబడిస్తే దైవ దర్శనమే గాక భుక్తికి కూడా కొరత లేదు.**

వారు నిత్య సత్యులని తన భక్తుల ఎదుట సర్వత్ర సర్వదా ఉన్నారని, పిలిచి పిలువక ముందే పలుకుతానని పై సందేశాల ద్వారా నిరూపించారు. **వారిని ఏమి కోరకుండా నిరంతరం నాకు తోడుగా ఉండి నన్ను మీ ఇష్ట మెచ్చినట్లు నడపండి. ఏది ముందు కోరాలో ఏది వెనుక కోరాలో తెలియని బుద్ధి హీనుడను అని మాత్రం ప్రార్థన చేస్తున్నాను.**

అక్కయ్యా! ఎంత గొప్ప పుణ్యం చేసినామో గాని మనందరం మాస్టారికి సన్నిహితులము అయినాము. ఇక జన్మకు ఏమి అక్కర లేదు.

**బాబు!** ఏ పనైనా సక్రమంగా **చేయాలంటే** మన **చేతిలోని** పనిముట్టు **IMPLIMENT మంచిదిగా ఉండాలి. అది ఎంత మంచిదైతే** మనం పని **అంత చక్కగా చేయగల్గుతాము. ఈ శరీరంతో** మనం **భగవంతునికి సేవ చేసి తరిస్తాము. ఇంజనీరు తన మేధా** సంపత్తితో సేవిస్తే కార్మికుడు **తన కండ బలంతో** సేవిస్తాడు. ఎక్కువ తక్కువలు లేవు. **గనుక నీవు నీ మెదడుకు మేత బెట్టి చక్కని ఇంజినీరు అయితే నీ ద్వారా దేశము అనబడు దైవ కార్యానికి మంచి సేవ దొరుకుతుంది. గనుక ఇప్పుడు నీవు చేయవలసిన పూజ, ధ్యానం అంతా చదువే.** నీవు ధరించ బోయే IMPLIMENT పరికరాన్ని బాగా పదును పెట్టుకొని చక్కని IMPLIMENT తయారు చేసుకోవాలి. అది భగవంతుడు మనకు నిర్దేశించిన పని. ఆ పని అత్యంత గొప్పగా నెరవేర్చేటట్లు చేయమని శ్రీ నాంపల్లిబాబాగారిని ప్రార్థించు. **సత్ పౌరుడిగా నాకిచ్చిన కార్యాన్ని దేవునకు ఎంతో తృప్తి కలిగేటట్లు నెరవేర్చేటట్లు ఆశీర్వదించమని అడుగు. స్వార్థం నుండి దూరంగా ఉండి ధర్మాన్ని ఆచరిస్తే లోకంలో పొగడ్తలకు, కీర్తి ప్రతిష్టలకు దూరంగా ఉండే నిగ్రహం ప్రసాదించమని అడుగు. అడగడమే గాక సాధ్యమైనంత వరకు నీ వైపు నుండి హృదయ పూర్వకమైన కృషి చెయ్యి.**


**నీకు ఏ మాత్రం తీరిక ఉన్న నాకు తెలిసిన మాస్టారు అనే పుస్తకం మరల చదివి శత్రు మిత్రుల యెడల సమభావం, మానావమానాలలో సమతుల్యంగా ఎలా ఉండాలో బాగా ఆలోచించి మాస్టారి ఆచరణ ఎలా ఉండేది చూచి నేర్చుకో. చేతికి వచ్చిన ప్రతి పైసాను దుర్వినియోగం చేయకుండా సద్వినియోగం చెయ్యి. శ్రీ బాబాగారి దగ్గరకు పోయినప్పుడల్లా పై ప్రార్థన చెప్పుకొని నిశ్చలంగా బాబా రూపాన్ని ధ్యానిస్తూ వారి సన్నిధిలో సాధ్యమైనంత సేపు ఉండు. వారి సన్నిధిలో మాటలు మాను. అలా చేస్తే వారి సన్నిధి మనకు చక్కగా ఉపయోగ పడుతుంది.**

శ్రీ స్వామి వారి ఆశీస్సులతో

పెసల సుబ్బరామయ్య

*********** సద్గురు దేవా శరణం శరణం ***********


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

## గురు సన్నిధి-ఆశీస్సులు సార్ధకం, అనుభవం కావుటకు మనం (ప్రయత్నాన్ని) కర్తవ్యాన్ని శ్రీ సార్ వివరిస్తున్నారు:

గొలగమూడి
16-03-1999

పూజ్య గురుబందు శ్రీమతి లక్ష్మక్క గారికి పె.సుబ్బరామయ్య నమస్కారములు. ఉభయకుశలోపరి. మీ సత్సంగం తరఫున శ్రీ దర్గాస్వామి వారితో మీ అందరి అనుభవములు వ్రాసి పంపినారు. చాలా సంతోషము. శ్రీ దర్గా స్వామి వారిని చూచే భాగ్యము నాకు కలుగలేదు. శ్రీ స్వామి వారి దయ ఎలా ఉంటే అలాగే జరుగుతుంది. మీతో వారు మాట్లాడిన మాటలన్నీ ఒక ఎత్తైతే "పిల్లి పిల్లను పట్టుకోవడం" అన్నమాట ఒక ఎత్తు. ఇందులో మనము పిల్లల వంటివారము. ఆ సద్గురుమూర్తే పిల్లిలాంటి వారు. వారు మనలను ఎంతో జాగ్రత్తగా పట్టుకొని గమ్యం చేరుస్తున్నారు. గనుక మనకెలాంటి చింతలేదు. మన కర్తవ్యమొక్కటే - కదలకుండా ఉండడమే. ఆ సద్గురుమూర్తి క్షేమంగా మనలను గమ్యం చేర్చేందుకు అస్కారమివ్వడమే. ఆచరణకు ముందు మన హృదయంలో అలాంటి మార్పు జరగాలి గదా? ఆ మార్పు తెచ్చే బాధ్యతే శ్రీ గురురాయునిది. మనకు తెలియకుండానే మన హృదయంలో అలాంటి మార్పు తెస్తారు. మనకు జరిగే సన్నివేశాలన్నీ "మన మంచికే సద్గురు మూర్తి జరిపిస్తున్నారు" అన్న ఎరుక ఏ మారకుండా మనకు వ్యతిరేకంగా ఉన్నవారికి కూడా కృతజ్ఞతా భావంతో ఉండాలట. ఎందుకంటే ఆ సన్నివేశం ప్రస్తుతానికి మనకు వ్యతిరేకంగా మన దృష్టిలో ఉండవచ్చు. కానీ శ్రీ సద్గురు మూర్తికి అది మన మంచికేనని చక్కగా తెలుసు గనుకనే ఆ సన్నివేశం జరుగనిస్తున్నారు. పిల్లి తన పిల్లను పట్టుకొని క్రొత్త స్థలానికి చేర్చేటప్పుడు ఆ పిల్లకు ఎంతో అసౌకర్యంగా బాధగా కూడా ఉంటుంది. కానీ ఆ పిల్లి క్షేమాన్నే దృష్టిలో పెట్టుకొని తల్లి అలా చేస్తుంది. గనుక తమకు నేను చెప్పనక్కరలేదు. తన కృపచెప్పబడ్డ ప్రతి పైసాను భగవంతుని చేర్చే బాధ్యత శ్రీ సాయినాధుని భుజస్కందాలపై ఉంది. ఆచరణను అనుభవం ద్వారా తేవచ్చు. మాటలు చెప్పి మన నడవడి మార్చవచ్చు. మాటలకందని విధంగా దృక్‌దీక్షతోనే మనలో మార్పుతేవచ్చు. ఏది ఏమైనా శ్రీ గురురాయుని చేతిలో కీలుబొమ్మల వలె ఆడడం తప్ప మనకు స్వేచ్ఛలేదని గుర్తించి మనకు నలుమూలల నుంచి వచ్చే సలహాలు శ్రీ గురుమూర్తి మన్పై ఎనలేని దయలో పంపినవేనని మన సాధనకు పనికి వచ్చే సూచనలు సలహాలు పాటిస్తుంటే క్షేమంగా గమ్యం చేరుతాము. వివేకం పెంచుతారు. సర్వం చూస్తారు. లౌకిక, ఆధ్యాత్మిక బాధ్యతలు మనకేమీ లేవు. మన బాధ్యతలన్నీ వారివే.

నీ పాదాల చెంత చేరాను. నా పై కరుణించి గమ్యం చేర్చు తండ్రీ అని మాత్రం నమస్కరిస్తు పఠన, మనన, విధి ధ్యాసలు చేస్తుంటే సర్వం వారు ఒనగూర్చుతారు.


మనం వారి మాటలు అర్థం చేసుకున్నా చేసుకోకపోయినా ఆ విశ్వరూపుడు మనలో ప్రేరణ పెట్టి మనలో అవసరమైన మార్పు తెచ్చి తీరుతారు. మనం రైలు track పైన ఉంటే గమ్యం చేరడం తధ్యం. మన బోగీలు పట్టాలు తప్పితే మరుక్షణమే accident, గమ్యం చేరలేము.

శ్రీ గురుమూర్తి మనకు తగు ఆచరణ 000000000 మార్పు తీసుకు రావాలని ఆశిస్తూ

నమస్కారములతో
మీ
పె.సుబ్బరామయ్య

మర్కటకిశోర న్యాయం కాకుండడమే మన అదృష్టము. మర్కట కిశోర న్యాయంలో కోతిపిల్ల తల్లిని పట్టుకోవాలి గదు. గనుక పిల్లకోతికి బాధ్యత ఉంది. మీకలాంటి బాధ్యతలేదు చాలా సంతోషము.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

గొలగమూడి

02-08-05

Dear Sai,


నిన్న శరణాగతిని గూర్చి శ్రీరమణమహర్షి గారి వాక్యం వ్రాసాను. ఇందులో శ్రీమాధవదాసు గారి ఆచరణ ఎంతగొప్పగా ఉందో గమనించాలి. శ్రీమాధవదాసు గారు మరియు వారి గురువుగారు యమునానదీ తీరాన ఘోరారణ్యములో పోతున్నారు. గురువుగారు నడవలేనప్పుడు వారిని తన భుజాన ఎత్తుకుని శ్రీ మాధవదాసు గారు నడిచిపోతున్నాడు. ఒక చోట గురువుగారు తనకు దాహం అధికంగా ఉన్నదనియు తనను ఒక చెట్టు నీడన దించి తాగేందుకు నీరు తెమ్మని మాధవదాసు ను అడుగుతాడు. అప్పుడు మాధవదాసు గారి స్థానంలో నేను ఉంటే – "ఓ గురువుగారు ఈ ఘోరారణ్యము లో నీరు ఎక్కడుందో తెలియదు. నా కాళ్లకు చెప్పులు లేవు. కనుక దయచేసి కొంత సేపు ఓపిక పట్టండి. ప్రక్క గ్రామానికి చేరి తాగుదాము. నా పైన ఎక్కండి మోసుకుపోతాను", అని సలహా ఇచ్చే వాడిని. కానీ మాధవదాసు గురువుగారి మాటకు ఎదురుచెప్పని ఉత్తమ శిష్యుడు. వెంటనే చెంబు తీసుకుని నీటి కొరకు ఆ ఘోరారణ్యము లో వెతుకుతూ వెళుతాడు. నీటి కొరకు వెతికి వెతికి పేసారి దారి తప్పి చాలా తీవ్రంగా బాధపడుతున్నాడు. అలాంటప్పుడు తన గురువు గారు హంస రూపములో ఆకాశమున వచ్చి మాదవదాసుకు ఎండ తగలకుండా గొడుగువలె ఆ హంసలు నీడనిచ్చి నీరు చూపుతాయి. హంసలు మనుష్య భాషను అర్థం చేసుకుని మనుష్య భాషలో మాట్లాడుతాయి. **ఇదంతా మాధవదాసు గురువు మాటకు ఎదురు చెప్పకుండా నీటికొరకు ప్రయత్నము కాదు తీవ్రాతితీవ్ర ప్రయత్నం చేసినందున జరిగింది. అలాంటి ప్రయత్నమే చేయకుంటే కథ అడ్డం తిరిగి ఉండేదే.** ఈ కథను చదివి వినిపించు కోవడం ద్వారా శ్రీ వెంకయ్య స్వామి వారు మనకు శిష్యుడంటే ఎలా ప్రవర్తించాలా అనేదాన్ని బోధిస్తున్నారు. ఈ బోధను జన్మ సంస్కారము గల రోశిరెడ్డి ఆచరించి చూపారు. తనకు కళ్ళు కనపడని చివరి దశలో కూడా ఆహారం తీసుకోనందున చాలా బలహీనంగా ఉండే దశలో కూడా శ్రీస్వామివారి ఆజ్ఞ మేరకు నిత్యం బిక్ష చేయడమనే కార్యం నెరవేర్చాలని తీవ్ర ప్రయత్నం చేశాడు. గనుకనే భిక్షాటనానికి స్వల్పంగా చూపు వచ్చి కొండంత బలం వచ్చేది. దీక్షనుంచి ఆశ్రమం చేరగానే చూపు పోయి బలం పోయి పడుకునేవాడు. అదే గురు మహిమ. **కనుక గురువుగారి ఆజ్ఞను పాటించి తీవ్రాతి తీవ్ర ప్రయత్నం చేయడమే మన కర్తవ్యం. మిగిలిన దంతా వారి దయ.** శ్రీస్వామివారి కృప సదా మీకు ఉండాలని ప్రార్థిస్తూ,

మీ

పె. సుబ్బరామయ్య.

********* **సద్గురు దేవా శరణం శరణం** *********


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

Om

గొలగమూడి

Dear Sai! శ్రీ శివనేశన్ స్వామివారి 5-1-06
జీవిత చరిత్ర చదివావా? నేను రెండవ సారి చది
వాను. నీ జీవితం లాగానే ఉంది వారి జీవితం.
ఎవరైతే వారికి అన్నానికి లేక సుమారు పదిబా
ట్లయినా పనిచేస్తారు. అంతలోనే ఆపని పోవడం
మరలా మంచినీళ్ళు త్రాగి ఆకలి పొట్ట నింపుకోవ
డం చేసేవారు. ఎన్ని ఇబ్బందులు వచ్చినా, ఎన్ని
కష్టాలు వచ్చినా భగవంతుని స్మరణ మానడు. చు
ట్టాల బంధం కొద్దీ చిన్నవాళ్ళకు దైవమార్గం తెలుప
పోతాడు. తాను ఎంత ప్రమాదం వచ్చిన సరే,
భక్తి మార్గాన్ని మాత్రం వదలలేదు. చిన్నవాళ్ళ
కు పోవడం, చేతికందే ఆశ్రయం దొరక
డం అంతలోనే పోవడం - ఇలాగాను బంధాలన్ని
బాగా తిరగానే శ్రీ సాయినాథుడు షిరిడీ రమ్మని
స్వప్న దర్శనమిస్తాడు. షిరిడి ఎక్కడో తెలియ
క పోతాడు. తిరిగి కొన్నాళ్ళకు మరలా స్వప్న
దర్శనమిచ్చి పిలిచారు. అప్రయత్నంగా ఎక్కడో
తెలియని వారికి బాబానే చిన్నపాట్లు చేసి
తన దరికి చేర్చుకుంటారు.
తాను షిరిడీలో మొదట వాసపట్ట
కష్టాలకు అంతేలేదు. షిరిడీ వదలి వెళ్ళిపో
వాలని కొంత దూరం వెళ్ళినా తనను సాయి వెళ్ళని
వ్వరు. తిరిగి షిరిడీ వచ్చాక ఎవరైతే తనను
క్రోధంతో వేధించారో వారి మనసు మార్చి
బావడి లాగా [illegible] దానిని మెయింటేయిన్ చేసే
యమన్నారు. బాబాకు నివేదించిన ఆహారం
రెండు పూటలూ పంచిపెట్టేస్తారు. నెలకు
15రూ జీతం ఇస్తారు. ఇక [illegible]
తనను [illegible] [illegible] [illegible]


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

**తిరుమల శెట్టి నారాయణ గారు తనకు శ్రీ సుబ్బరామయ్య సార్ తనను కన్న బిడ్డలా చూసి చదువు, ఉద్యోగం ఇప్పించడమే గాక తన ప్రాణాలును కాపాడిన విషయాలు చెపుతున్నారు.**

**సార్ నన్ను చదివించటం:**


నేను 10వ తరగతి అయిన తర్వాత తరచుగా స్వామి దగ్గర సేవ చేస్తుండే వాడిని. అప్పట్లో ప్రతిరోజు స్వామికి ఉదయము సాయంత్రము అభిషేకం చేసే వాళ్ళం. సుబ్బరామయ్య సారు నన్ను చూసి స్వామి సేవ చేయటానికి ఎక్కువ ఎంకరేజ్ చేసే వాళ్ళు.

ఒకసారి నాతో అరే నువ్వెక్కడుంటే మీ నాయన ఎక్కడికి వెళ్ళనివ్వడు. నీవు చదువుకోలేవు. అందువలన నీవు నెల్లూరు ట్యూషన్ కి వెళ్లి నీవు 10 వ తరగతిలో తప్పిపోయిన సబ్జెక్ట్ ని క్లియర్ చేయి అని చెప్పారు. నేను సుబ్బరామయ్య సార్ చెప్పినట్లే నెల్లూరులో ట్యూషన్ కి వెళ్లి సెప్టెంబర్ కల్లా నా సబ్జెక్ట్స్ క్లియర్ చేశాను.

తర్వాత గొలగమూడి వచ్చి  మా నాన్నతో పాటు పనిచేస్తూ ఉండే వాడిని. మాకు వ్యవసాయం ఉంది, బర్రెలను చూసుకోవాలి. స్వామి మందిరం లో సేవ చేసుకునే అవకాశం ఉండేది. అందువలన నాకు ఒక్క క్షణం తీరిక ఉండేది కాదు. కొన్ని రోజులకి ఎవరికీ చెప్పకుండా నేను స్వామి దగ్గర చీట్లు  పెట్టాను - ఏమని ఇంటర్మీడియట్లో చేరాలా, ఐ టి ఐ లో చేరాల, పాలిటెక్నిక్ లో చేరాలా అని పెడితే స్వామి పాలిటెక్నిక్ లో చేరమని చెప్పారు. దాన్ని తగ్గట్లుగా ఫిబ్రవరి-మార్చిలో అప్లికేషన్ తీసుకువచ్చి సార్ కి ఇచ్చాను. అప్పుడు సార్ వాళ్ళ అమ్మాయి సుమతక్క రాహుకాలం చూసి మంచి ముహూర్తం లో పాలిటెక్నిక్ అప్లికేషన్ ఫిల్ చేసింది. నేను పాలిటెక్నిక్ ఎంట్రన్స్ పరీక్ష రాస్తే 12000 రాంక్ వచ్చింది. రెండు నెలల తర్వాత పాలిటెక్నిక్ కౌన్సిలింగ్ కి కాల్ లెటరు వచ్చింది. సార్ మా నాన్నతో పాలిటెక్నిక్ ఇంగ్లీష్ మీడియం అయితే నారాయణ ఎట్లా చేస్తాడు అని ఎన్నోసార్లు వాపోయేవారు.

నేను ఎప్పుడైతే వచ్చి స్వామి దగ్గర చీట్లు పెడితే స్వామి పాలిటెక్నిక్ లో చేరమని చెప్పారని చెప్పానో అప్పటినుండి సుబ్బరామయ్య అయ్యవారు స్వామి చెప్పినట్లే పాలిటెక్నిక్ ప్రోత్సహించారు. 1990 అక్టోబర్ లో కౌన్సిలింగ్ కి పిలిచారు. సుబ్బరామయ్య సార్  'మీ ఆయనకి తెలియదు నేను వస్తాను' అని చెప్పి నన్ను తిరుపతి కి తీసుకుని బయలుదేరారు. ప్రయాణంలో  ఒక చిత్రం జరిగింది. గూడూరులో మేము రైల్వేస్టేషన్ బస్టాండ్ కి రిక్షాలో వస్తున్నాము. మేము రిక్షా దిగుతున్నప్పుడు సార్ ఒక బస్సును చూపి అది తిరుపతి బస్ ఏమో చూడమని చెప్పారు. నేను గుంటూరు వెళ్లి చూశాను. అక్కడ అది తిరుపతి బస్సు కాదని తెలిసింది. ఈ లోపల రిక్షావాడు వెళ్ళిపోయాడు. దాంట్లో నా సర్టిఫికెట్లు ఉన్న బాగ్ ను మర్చిపోయాను. మేము అక్కడ బస్టాండ్లో వెయిట్ చేస్తూ ఉంటే రిక్షా తొక్కే అతను మమ్మల్ని వెతుక్కుంటూ వచ్చి ఆ సర్టిఫికెట్లు ఇచ్చాడు. అది భగవంతుని కృప అని అనుకుంటున్నాను. తిరుపతి వెళ్ళిన తర్వాత కౌన్సిలింగ్లో శ్రీశైలంలో మెకానికల్ ఇంజనీరింగ్ సీటు ఉంది కానీ మా నాన్న నెల్లూరు దగ్గర మాత్రమే చేర్పించమని, అలా చేస్తేనే డబ్బులు తక్కువ ఖర్చు అవుతాయని చెప్పటం వలన ఆ సీట్ నేను తీసుకోలేదు. గూడూరులో సివిల్ ఇంజనీరింగ్, మైనింగ్ ఇంజనీరింగ్ లో సీట్లు ఉన్నాయి. అప్పుడు సారు "మనకు మైనింగ్లో తెలిసిన వాళ్ళు ఉన్నారు. నువ్వు తీసుకో అందువలన దాంట్లో మంచి ఉద్యోగాలు ఉంటాయి జాయిన్ అవ్వు" అని అన్నారు. అందువలన నేను మైనింగ్ కోర్సులో జాయిన్ అయ్యాను.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

కాలేజీలో ఇంగ్లీష్ మీడియం వలన నాకు పాఠాలు అర్థం గాక ఇంటికి వచ్చేసాను. సుబ్బరామయ్య వారికి ఈ విషయం చెప్పలేదు. అంతేగాక సార్ అంటే భయం అందువలన సార్ కి కనపడకుండా ఇంటి దగ్గరే ఉండే వాడిని. ఒకసారి బోర్ లో నీళ్లు తీసుకొస్తుంటే, దూరం నుంచి సుబ్బరామయ్య సార్ నన్ను చూసి పిలిపించి కాలేజీ ఎలా ఉంది, ఏంటి సంగతులు అని అడిగారు. నేను ఇంగ్లీష్ మీడియం పాఠాలు అర్థం కావట్లేదని, నేను కాలేజీ కి వెళ్ళను అని చెప్పాను. "అరే స్వామిని అడిగితే పాలిటెక్నిక్ తీసుకోమని చెప్పారు కదా అందువలన ఆయనే చూసుకుంటాడు. నీకంటే మొద్దు వాళ్ళు ఉంటారు. కాలేజీకి వెళ్ళు, అన్నీ స్వామి చూసుకుంటాడు" అని సార్ ప్రోత్సహించారు. సార్ మాట కాదనలేక భయంతో కాలేజీకి వెళ్లాను. అక్కడ ప్రతిరోజు క్రికెట్ ఆడటం, క్లాసులకు హాజరు అవడం, పాఠాలకి నోట్స్ ప్రిపేర్ చేసుకోవడంతో రోజంతా గడిచిపోయేది. అందువలన ఇంటికి వెళ్ళాలి అనే భావన పోయింది. అట్లనే చిత్రంగా నాకు గవర్నమెంట్ వాళ్లు హాస్టల్ రూమ్ ని అలాట్ చేశారు. తర్వాత రెండు మూడు నెలలకి గొలగమూడి కి వచ్చినప్పుడు సుబ్బరామయ్య సారు నన్ను చూసి "ఏమోయ్ ఎలా ఉంది కాలేజీ" అని అడిగారు. నేను ఆనందంగా చాలా బాగుంది సార్ నాకంటే చదవని వాళ్ళు ఉన్నారు అని చెప్పాను. అలా నాకు మూడు సంవత్సరాలు జరిగిపోయింది.  చివర్లో ఆరు సబ్జెక్టులు మిగిలిపోయాయి. నేను ఇంటికి వచ్చి సార్ దగ్గర కూడా వెళ్లలేదు. మా నాన్న చేత చెప్పి పంపించాను. మా నాన్నని సార్ అడిగి వాడిని ఒకసారి నా దగ్గరికి వచ్చి మాట్లాడమను అని చెప్పారు. నేను వెళ్లి సార్ తో మాట్లాడితే తడవుకు రెండు చొప్పున వ్రాస్తే సంవత్సరంలో సబ్జక్ట్స్ అయిపోతాయిరా, నువ్వు ట్యూషన్ చెప్పించుకొని సబ్జెక్టులు రాయి అన్నారు. నేను అట్లానే సార్ చెప్పినట్టు చేశాను నాలుగు సబ్జెక్టులు పూర్తి అయిపోయాయి.

మా నాన్నకి సుబ్బరామయ్య సార్ సాధన చేస్తున్నారని, అక్కడున్న స్వామి సేవకులు అందరికీ ఇష్టం కాబట్టి అభిమానం. అలాంటి వారికి నన్ను పని చేయమని చెప్పి ప్రోత్సహించేవారు. మా నాన్న సుబ్బరామయ్యసార్ కి ఏదైనా పని ఉంటే నన్ను ప్రోత్సహించి మిగిలిన పనులు ఏమీ చెప్పకుండా ఉండేవాడు. అందువలన సుమతి అక్క పెళ్లికి సార్ తో పాటు దగ్గరుండి పనిచేసేవాడిని. సుమతక్క పెళ్లి అయిన తర్వాత సార్ నన్ను కలిచేడులో తనతో పాటు పనిచేసిన నారాయణరావు అనే ఫ్రెండ్ తో మాట్లాడి ఆయన దగ్గర మ్యాథమెటిక్స్ ట్యూషన్ చేరమన్నారు. అంతేకాదు చూపించడానికి సార్ స్వయంగా వచ్చి, ఆయనతో మాట్లాడి ఆయన్ని సార్ తనదైన శైలిలో బలవంతం చేసి ఒప్పించారు. ఆయనకి ఏదో శాస్త్రం తెలుసు- అందువలన మేము ఏ దిక్కు నుండి వచ్చాము అనే విషయాలు చూసి సుబ్బరామయ్య సార్ తో నేను పాస్ అవుతాను అని,  సాయంత్రం మాత్రమే చెప్తాను రమ్మని చెప్పారు. ఆయన చెప్పినట్లు నేను రోజుకి ఏడు గంటల కష్టపడే వాణ్ణి.  దానితో అప్పుడు రాసిన మ్యాథమెటిక్స్ సబ్జెక్టు క్లియర్ అయిపోయింది.

ఇంకొక సబ్జెక్టు సర్వే ఉంది. నేను గూడూరు వెళ్లి అక్కడే కాలేజీ దగ్గర హాస్టల్లో ఉండి ప్రిపేర్ అవుతూ ఉండే వాడిని. ఒకసారి ప్రిపేర్ అవుతూ ఉంటే మా మైనింగ్ హెడ్ నన్ను చూసి కొన్ని ఇంపార్టెంట్ క్వశ్చన్స్ చదువుకోమని చెప్పారు. నేను అట్లానే చదివాను. ఆ క్వశ్చన్స్  ఎగ్జామ్లో రావటం, నేను ఆ సబ్జెక్టు క్లియర్ చేయటం చాలా చిత్రంగా జరిగిపోయింది. స్వామి పాలిటెక్నిక్ అని చీట్ల ద్వారా చెప్పటమే గాక పాలిటెక్నిక్ డిగ్రీ కూడా స్వామి ఇప్పించారు. నాకు మంచి ఉద్యోగం వచ్చి ఉద్యోగంలో మంచి పేరు వచ్చింది. మా పై ఆఫీసర్ కి నా పనితనం మీద చాలా నమ్మకం. అది నా అదృష్టం.




శ్రీ షిర్డీ సాయిబాబా | శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్ | శ్రీ సుబ్బరామయ్య గారు | శ్రీ వెంకయ్యస్వామి | శ్రీ దర్గాస్వామి

సుబ్బరామయ్య వారు చెప్పినట్లు చేస్తే ఇబ్బందులన్నీ తొలగిపోతాయి. చెప్పినది చేయకుండా ఉంటే ఇబ్బందులు వస్తాయి అనటానికి ఇది ఒక ఉదాహరణ. మా సొంత అక్క తన భర్తతోతో తగుబడి మా ఇంటికి వచ్చి ఉంది. మా నాన్నతో సుబ్బరామయ్య సార్ "మనం ఆడపిల్ల వాళ్ళం తగ్గి ఉండాలి. నువ్వు నువ్వు వెళ్లి మీ అల్లుడితో మాట్లాడి అమ్మాయి కాపురం సరిచేసి రా" అని చెప్పారు. కానీ మా నాన్న మొండి పట్టుదలతో వెళ్లలేదు. కొంతకాలం తర్వాత మా బావ రెండో పెళ్లి చేసుకున్నాడు. మా అక్క ఆత్మహత్య చేసుకుంది. సార్ మాట వింటే బాగుండేది అని చెప్పి నాకు అనిపించింది.

నాకు మ్యారేజ్ విషయంలో పెళ్లి సంబంధాలు చూస్తున్నారు అని చెప్పాను ఇప్పుడు పెళ్లి చేసుకున్న అమ్మాయి గురించి "ఆమెకు ఏమీ రాదు ఎక్కువ చదువుకోలేదు, ప్రపంచ జ్ఞానం లేదు" అని సార్ తో చెప్పాను. సార్ "పెళ్లి చేస్తే నీకే బయట ప్రపంచం గురించి నేర్పిస్తుంది లేరా" అని చెప్పారు. ఆ అమ్మాయితోనే నా పెళ్లి జరిగింది. ఇప్పుడు ఆ అమ్మాయే నాకు వాట్సాప్ ఎలా ఉపయోగించాలో, వాట్సాప్ లో కాలింగ్ ఎలా చేయాలో, మెసేజ్ లు ఎలా చూడాలి అన్నీ కూడా నేర్పిస్తుంది. సార్ చెప్పిన మాట జరుగుతోంది.

నేను సార్ ని సామాన్య మనిషిగానే చూశాను కానీ ఆయన గొప్ప మహనీయుడని నాకు తెలియదు. వేణుగోపాల్ సారు ఎప్పుడైతే సార్ కి నమస్కారం చేసి, సార్ కి అన్నీ తెలుసు నారాయణ అన్నప్పుడు మాత్రమే నేను సార్ కి నమస్కారం చేసుకోగలిగాను. అంతేకాకుండా సార్ ఇంటి దగ్గర బావి త్రవ్వేటప్పుడు ఒక రాత్రి వర్షం వచ్చింది. సార్, నేను దగ్గరగా వదుక్కొని పడుకొని ఉన్న సంఘటనను గుర్తు చేసుకుంటుంటే సారు అంత గొప్ప మహనీయులయినా ఎంత సామాన్యంగా నాతో ప్రవర్తించారు అనేది అర్థం అవుతోంది.

**సార్ కు అన్ని విషయాలు తెలుసు:**

అంతేకాదు సారు దగ్గర నాకు ఎన్నో సార్లు ఆయనకి అన్ని విషయాలు తెలుసు అనే సంఘటనలు కొన్ని ఇక్కడ ప్రస్తావిస్తాను.

1. సాయి మాస్టర్ నిలయం నిర్మాణం జరుగుతున్నప్పుడు కసుమూరు వెళ్లి బెడ్ కంకర తీసుకురా అని చెప్పి నన్ను పంపించారు. అక్కడ ఎవరితో మాట్లాడాలి, అడ్రస్ అన్నీ చెప్పారు. నేను అక్కడికి వెళ్ళి సార్ చెప్పిన అడ్రస్ ప్రకారం వెళితే అన్ని పనులు చాలా త్వరగా అయిపోయాయి. సార్ దగ్గరికి వచ్చి మీకు అక్కడ అడ్రస్ ఎలా తెలుసు అంత కరెక్ట్ గా చెప్పారు అంటే ఒక నవ్వు నవ్వారు.
2. ఇంకొకసారి స్టోన్ హౌస్ పేట మస్తానయ్య అనే మెడికల్ రిప్రజెంటేటివ్ ఇంటి అడ్రస్ ఇచ్చి జ్వరానికి, విరేచనాలకు, ఒళ్లునొప్పులకు మందులు తీసుకురమ్మన్నారు. ఈ మందులను సార్ దగ్గరకు ఎవరైనా వచ్చి ఇబ్బంది అంటే వాటిని వాళ్లకి ఇచ్చేవారు. కరెక్టుగా అడ్రస్ చెప్పారు మీరెప్పుడైనా మస్తానయ్య ఇంటికి వెళ్లారా అంటే "ఎప్పుడూ వెళ్ళలేదు. ఎప్పుడో నా చిన్నప్పుడు ఆ ఏరియా చూశాను. అందువల్ల నాకు తెలిసింది అట్లా" అన్నారు. మస్తానయ్య అమ్మాయి చాలా బాధపడుతూ ఒక ఉత్తరం రాసి సార్ కి అందించమంది. నేను గొలగమూడిలో సార్ కి ఇస్తే సార్ చూడకుండా "అంటు రాకూడదు, బొంటు రాకూడదు" వ్రాసి ఉంటుంది అని ఆ ఉత్తరం ప్రక్కన పెట్టి సార్ స్నానానికి వెళ్లారు. నేను ఆ

లెటర్ తీసుకుని చదివాను. దాంట్లో కరెక్ట్ గా ఆ అమ్మాయి తన పెళ్లికి అంటు రాకుండా చేయమని వెంకయ్య స్వామిని ప్రార్థించమని వ్రాసింది.

భరద్వాజ మాస్టర్ ని నేను నమస్కారం చేశాను అంటే ఆయన కృప పొందిన అంటే అది కేవలం సారీ చెప్పడం వల్ల మాత్రమే నేను నమస్కారం చేస్తున్నాను.

ఒకసారి మా నాన్న గురించి 'స్వామి దగ్గర ఉన్నా ఏం లాభం, కొన్ని పనులు చేస్తున్నాడు' అని అంటే సార్ "వాళ్ల పూర్వజన్మ సుకృతం. వాళ్ళ తప్పులు కాకుండా వాళ్ళలో ఉన్న మంచిని గుర్తించి అది తీసుకోవాలి" అని చెప్పారు.

మా ఇంట్లో సార్ సారు ప్రత్యేకంగా వచ్చి గుంట త్రవ్వించి శంకుస్థాపన చేశారు. ఆ గుంట ప్రకారం సార్ చెప్పినట్లుగానే మేము ఇల్లు కట్టుకొన్నాము.

నా పెళ్లప్పుడు సారు నన్ను ఒక 30 నిమిషాలు పూజ చేయరా, తర్వాత నువ్వు చేయలేవురా అన్నారు. సార్ చెప్పినట్లే చేసాను. పెళ్లి అయిన తర్వాత నుంచి నాకు పూజ చేయటం బొత్తిగా సమయం దొరకటం లేదు.

2011 సంక్రాంతినాడు నేను సార్ దగ్గర ఉండి పని చేసి సార్ దగ్గర కూర్చొని ఉన్నాను మధ్యాహ్నం రెండున్నర గంటలకు సారు నాతో ఇక్కడే ఉంటే ఆ అమ్మాయి తినరా నీకోసం ఎదురు చూస్తుంది వెళ్లి తిను అన్నారు అంతేకాకుండా నాకు ఏ ఇబ్బందులు వచ్చినా కూడా సార్ దగ్గరకు వస్తే ఆ బాధలు తొలగి పోతాయి.


పని రీత్యా చీమకుర్తిలో నేను ఇల్లు తీసుకున్నాను. అక్కడి నుండి ఒంగోలు కి రావాలని చాలా ప్రయత్నించాను. ఎక్కడా ఇల్లు దొరకలేదు. నేను సార్ దగ్గరకు వచ్చి చెప్పాను. సార్ "దొరుకుతుందిలే" అని ఉత్సాహపరిచారు. దాంతో నేను ఏ ప్రయత్నం చేయకుండా ఉన్నాను. మా మేనేజరు ఒక ఆయన తనకు తెలిసిన వాళ్ళు ఒంగోలులో ఉన్నారు వాళ్ళ ఇల్లు అద్దెకు ఇస్తారు అంటే పై పోర్షన్ అద్దెకు తీసుకున్నాం. కానీ అది మెడ మీది పోర్షన్ అవడంవల్ల మేము ఇంకొక ఇల్లు కోసం ప్రయత్నిస్తే 4500 రూపాయలు గ్రౌండ్ ఫ్లోర్ లో ఒక ఇల్లు దొరికింది. సార్ నాకు ఏ ఇబ్బందులు వచ్చినా కూడా తీస్తున్నారు

**నన్ను ప్రాణాపాయం నుండి కాపాడిన సార్ :**

ఒకసారి ఏప్రిల్ 24 2016 నేను పని చేసే మైన్స్ లో ఒక చోట పై నుండి ఒక బండ కింద పడింది నేను ఒక సంవత్సరం క్రితం ఆ బండి తీసేయాలి అని చెప్పాను అప్పుడు ఎవరు ఆ మాట వినలేదు ఇప్పుడు పైనుంచి పడటం వల్ల తీసేసారు. ఎవరికీ ఏ ప్రమాదం జరగలేదు.

2016 ఏప్రిల్ 2 నేను మైండ్ లో పని చేస్తున్నప్పుడు నా కాలికింద బండ జారిపోయింది. నేను వెనక్కి పడ్డాను బండ ముందుకు పడింది. అలా కాకుండా నేను ముందర కు పడినట్లయితే నాకు ప్రాణాపాయం కలిగేది ఇది కేవలం సార్ కృప వలన మాత్రమే జరిగింది. అంతకు ముందు ఒకరోజు రాత్రి కలలో సార్ కనబడ్డారు, నవ్వుతున్నారు. స్వామి ఈ రూపంలో కనబడ్డారు అని అనుకున్నాను. అంతే కాకుండా నేను అంతకు ముందు దర్గా స్వామి దగ్గరికి వెళ్ళినప్పుడు స్వామి నాతో "నీవు కష్టపడి పని చెయ్, నేను చూసుకుంటాను మంచి పేరు వస్తుంది" అని ఆశీస్సులు ఇచ్చారు. నేను పని బాగా చేస్తానని మా ఆఫీసులో నేను అంటే చాలా అభిమానం.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

### సార్, భరద్వాజ మాస్టారు వేరు కాదు:

చాలాసార్లు నాకు ఇంట్లో విషయాలు ఇబ్బందులు మాస్టర్ గారి దగ్గర బాధపడుతుంటే ఆ రోజు రాత్రి గానీ ఆ తర్వాత రోజు రాత్రి కానీ సార్ కలలో కనబడి నా మనసుని సమాధాన పరుస్తారు. స్వప్న దర్శనం ద్వారా మేము ఇద్దరం ఒకటే అని మాస్టర్ గారు చెప్పినట్టు ఉంది. అంతేకాకుండా సార్ ఒకసారి నాతో నీవు నాలుగు రూమ్ లు వేసుకుంటే నీ జీవితం గడిచిపోతుంది అన్నారు. అన్ని విధాలా ఇలా తోడుండి నడిపిస్తున్న దివ్య స్వరుపులైన శ్రీ సార్ కు నా కృతజ్ఞతాభివందనాలు.



శ్రీ షిర్డీ సాయిబాబా



శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

| | | |
|---|---|---|
| 1 | అవధూత లీల – (భగవాన్ శ్రీ వెంకయ్యస్వామి వారి జీవిత చరిత్ర) | 40 రూ॥ |
| 2 | అవధూత లీల (ఇంగ్లీషు) Avadhuta Leela in English | 30 రూ॥ |
| 3 | అవధూత లీల (తమిళం) Avadhuta Leela in Tamil | 50 రూ॥ |
| 4 | అవధూత బోధామృతం - శ్రీ స్వామివారి బోధలు | 15 రూ॥ |
| 5 | శ్రీ స్వామి సన్నిధి – శ్రీ స్వామి వారితో వారి సేవకుల అనుభవాలు | 15 రూ॥ |
| 6 | భగవాన్ శ్రీ వెంకయ్యస్వామి (ఇంగ్లీషు, చిన్నది) Bhagavan Sri Venkayya Swami(small) | 5 రూ॥ |
| 7 | శ్రీ వెంకయ్యస్వామి (తమిళం, చిన్నది) Sri Venkayya Swami in Tamil (Small Book) | 5 రూ॥ |
| 8 | గురుస్తుతి | 7 రూ॥ |
| 9 | చూచి నేర్చుకో | 8 రూ॥ |
| 10 | శ్రీ మాష్టారుగారి బోధామృతం (నాకు తెలిసిన మాష్టారు(1,2భాగములు)–శ్రీ మాష్టారి మంచిమాట) | 40 రూ॥ |
| 11 | శ్రీ ధునివాలాదాదా చరిత్ర | 15 రూ॥ |
| 12 | శ్రీ శివనేశన్ స్వామీజీ దివ్యచరితము | 12 రూ॥ |
| 13 | శ్రీ బూర్లె రంగన్నబాబుగారి దివ్యచరితము | 8 రూ॥ |
| 14 | శ్రీమాధవదాసుగారి దివ్యచరిత్ర | 4 రూ॥ |
| 15 | శ్రీ పూండీ స్వామి వారి దివ్యచరిత్ర | 15 రూ॥ |
| 16 | శ్రీ యర్ర దర్గాస్వామి వారి దివ్యచరిత్ర | 5 రూ॥ |
| 17 | శ్రీ నరోపా గారి జీవిత చరిత్ర | 2 రూ॥ |
| 18 | వార్తాలాపము | 150 రూ॥ |
| 19 | దైవం మానుష రూపేణ (దర్గాస్వామి చరిత్ర) | 30 రూ॥ |
| 20 | శ్రీ నాంపల్లిబాబా గారి దివ్యలీలలు | 7 రూ॥ |
| 21 | శ్రీ వెంకయ్యస్వామి అరతలు | 5 రూ॥ |
| 22. | శ్రీ శ్రీ శ్రీ వల్లి మస్తాన్‌బాబా గారి దివ్యలీలలు | 4 రూ॥ |

## 1 రూపాయి పుస్తకములు

1. శ్రీ వెంకయ్యస్వామి పూజ
2. శ్రీ స్వామివారి భజన పాటలు
3. నమ్మలేని నచ్చు సత్యాలు
4. నమ్మినవారికి సొమ్ము - నమ్మకుంటే దుమ్ము
5. స్మృతిమాత్ర ప్రసన్నాయ నమః
6. స్మృతి రహిత ప్రసన్నాయ నమః
7. సర్వ సమర్థుడు
8. వెన్నెలపూలు – శ్రీ వెంకయ్యస్వామి దివ్యత్వం
9. దివ్యలీలలు
10. బోధ యజ్ఞాయనమః
11. ధర్మమూర్తి
12. పిలిచిన పలికే దైవం
13. శ్రీ స్వామికృప
14. మౌనబోధ
15. నాళ్ళు వుండేదాన్ని బిళ్ళ కదయ్యా మనసుండేది!
16. స్వామి అనుగ్రహము
17. మాష్టరుగారి సత్సంగము
18. అమృత వాక్కులు
19. మృత్యువుపై భువన విజయము
20. శ్రీ భరద్వాజగారితో భక్తుల అనుభవాలు
21. శుద్ధ చైతన్యమే తానైన పూజ్య
    శ్రీ భరద్వాజ మాష్టారు గారు
22. శ్రీ మాష్టరు చూపిన సాయి మార్గం
23. శ్రీ దర్గాస్వామి వారి చరిత్ర – 2వ భాగము
24. శివుని ఆజ్ఞ
25. శ్రీ మాయి అమ్మ
26. శ్రీ కృష్ణయ్య స్వామి దివ్య చరిత్ర